నూక శాతం తగ్గించేందుకు సూచనలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

దాళ్వా వరి పంటలో నూక శాతాన్ని తగ్గించుకునేందుకు రైతులకు వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఎస్.మాధవరావు గురువారం ఒక ప్రకటనలో పలు సూచనలు చేశారు. ప్రస్తుతం నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతల కారణంగా, పంట కోత సమయంలో మెరుగైన పద్ధతులు పాటించకపోవడం వల్ల ధాన్యం మిల్లింగ్ సమయంలో గింజ విరిగిపోయి నూక ఎక్కువగా వస్తుందన్నారు. రైతులు పంట కోత సమయంలో నేలలో కొద్దిగా తేమ ఉండేలా చూసుకోవాలని, చేను ఎండిపోయి నేల నెర్రలు బారినప్పుడు పంట కోస్తే నూకలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. వెన్నులో 80-90 శాతం గింజలు పసుపు రంగుకు మారుతున్నప్పుడు పంటను కోయాలని, పూర్తిగా ఎండిపోయే వరకు చేనుపై ఉంచకూడదని తెలిపారు. వరి పంటను కోసే 10 రోజుల ముందు మాత్రమే నీటిని తగ్గించాలన్నారు.

మొక్కుబడిగా ప్రజాపంపిణీ వ్యవస్థ

- భారీగా పెరిగిన నిత్యావసరాల ధరలు
- పేద మధ్యతరగతి ప్రజల అవస్థలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డిపోల ద్వారా అందిస్తున్న నిత్యావసరాలు తమకు ఏ మాత్రం ఊరట ఇవ్వడం లేదని పేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం బియ్యం, పంచదార, కందిపప్పు అందజేసి మొక్కుబడిగా పాలక ప్రభుత్వాలు చేతులు దులుపుకుంటున్నాయనే విమర్శలు వస్తున్నాయి. కిరాణా షాపుల్లో ఏ సరుకు ముట్టుకున్నా ధరలు భగ్గుమంటున్నాయి. దీంతో పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలు సరుకులు కొనేందుకు ఇబ్బందిపడుతున్నారు. ఒక వైపు పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెరగడం, మరోవైపు వంటింటి సామాన్ల ధరలు ఆకాశాన్ని తాకడంతో సామాన్య ప్రజలు పస్తులుండే దుస్థితి నెలకొంది. ఉమ్మడి రాష్ట్రంలో రేషన్ డిపోల ద్వారా 11 రకాల నిత్యావసరాలను పాలక ప్రభుత్వాలు అందించేవి. ప్రస్తుతం బియ్యం, పంచదార, కందిపప్పుకే పరిమితం అవుతోంది. పదో తేదీ దాటిన తర్వాత అత్యధిక మందికి డీలర్లు (ఎండియు ఆపరేటర్లు) బియ్యం మాత్రమే అందిస్తున్నారనే ఆరోపణలు సైతం ఉన్నాయి.

నాడు 11 రకాల నిత్యావసరాలు అందజేత

రోజు వారీ జీవితంలో బియ్యంతో పాటు పప్పు, గోధుమ పిండి, పసుపు, కారంపొడి, చింతపండు, వంట నూనె వంటివి కూడా నిత్యావసర వస్తువులే. గతంలో బియ్యంతో పాటు గోధుమలు, నూనె, చింతపండు, పప్పులు, పంచదార, ఉప్పు, పసుపు, కారంపొడి వంటి తొమ్మిది సరుకులను రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు పంపిణీ చేశారు. కానీ ప్రస్తుత బిజెపి ప్రభుత్వం పాత విధానానికి స్వస్తి పలికింది. కిలో చక్కెర ధర బయట మార్కెట్‌లో రూ.40 పలుకుతోంది. పామాయిల్ లీటరు రూ.160కి చేరింది. సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.180 పలుకుతోంది. గోధుమ పిండి రూ.67, కంది పప్పు రూ.130, చింతపండు రూ.120, ఉప్పు కిలో ప్యాకెట్ రూ.15 పలుకుతోంది. ఇలా అన్ని రకాల నిత్యావసరాల ధరలు పెరగడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలపై మోయలేని భారం పడుతోంది. ప్రభుత్వమే చౌకధరల దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తే పేద ప్రజలకు కొంతమేలు జరిగే అవకాశం ఉంటుందనే ఆశాభావం కార్డుదారులలో వ్యక్తమవుతోంది. అదేవిధంగా పెరిగిన ధరలకు కళ్లెం వేయాలనే డిమాండ్ ముందుకొస్తుంది.

జిల్లాలో 3 లక్షల రేషన్ కార్డులు

జిల్లాలోని 3 లక్షల రేషన్ కార్డులున్నట్లు సమాచారం. తెల్ల రేషన్ కార్డులు, అంత్యోదయ కార్డులు, అన్నపూర్ణ కార్డులు ఉన్నాయి. ప్రతి నెలా కుటుంబ సభ్యుల జాబితా (కార్డులో) ఆధారంగా ఒకొక్క వ్యక్తికి 5 కేజీల చొప్పున బియ్యం పౌరసరఫరాల శాఖ ద్వారా పంపిణీ జరుగుతోంది. కరోనా వ్యాపించి ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనటంతో ప్రభుత్వం ఉచితంగా రేషన్ సరుకులు అందజేయాలనే డిమాండ్ ముందుకొచ్చిన విషయం విదితమే. ఈ క్రమంలో కొన్ని నెలలపాటు కేంద్ర ప్రభుత్వం మరో ఐదు కిలోలు అదనంగా కలిపి ఒక వ్యక్తికి 10 కేజీల చొప్పున పంపిణీ చేసింది. ఆచరణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ లోపం కారణంగా కొన్ని నెలలు పంపిణీ జరగలేదు. ప్రస్తుతం ఉచిత బియ్యం పంపిణీ చేసి చేతులు దులుపుకుంటున్నారు. ప్రతి నెలా చక్కెర, కందిపప్పు వంటివి పదో తేదీ దాటిన తర్వాత స్టాకు లేవంటూ పంపిణీ సిబ్బంది తేల్చి చెబుతున్నారు. ధరలు ఆకాశాన్నంటుతున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర సరుకులు పూర్తి స్థాయిలో పంపిణీ చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

ఏ సరుకులూ కొనలేని పరిస్థితి నెలకొంది

నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతుండటంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు సరుకులు కొనలేని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ప్రభుత్వ రేషన్ షాపుల ద్వారా అన్ని సరుకులు అందించాలి. బహిరంగ మార్కెట్‌లో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. వాటిని పేద ప్రజలు కొనలేకపోతున్నారు. అన్ని నిత్యావసర సరుకులూ సబ్సిడీపై అందించాలి. నిత్యావసర సరుకులు పేదలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలి. ధరలను నియంత్రించాలి.

కె.శివ, సాంబశివరావు పేట, రాజమండ్రి .

నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి

రేషన్ దుకాణాల్లో 11 రకాల నిత్యావసర సరుకులను సరఫరా చేయాలి. పదో తేదీ దాటితే కందిపప్పు, చక్కెర స్టాకు లేవని చెబుతున్నారు. మార్కెట్లలో ఏ వస్తువు కొన్నా.. ధరలు భగ్గుమంటున్నాయి. రూ.వెయ్యి పెట్టినా కేజీ చొప్పున కనీసం 10 రకాలు కూడా రావడం లేదు. ధరలు తగ్గిస్తేనే పేద, మధ్య తరగతి ప్రజలకు కాస్త ఉపశమనం కలుగుతుంది. ప్రజాప్రతినిధులు పేదల గురించి ఆలోచించాలి.

వి.మల్లేశ్వరి, సీతంపేట, రాజమహేంద్రవరం.

స్థానిక ఉత్పత్తులపై జిఎస్‌టిలో వెసులుబాటు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్థానిక ఉత్పత్తులపై జిఎస్‌టి కౌన్సిల్ ద్వారా ఎన్నో వెసులుబాట్లు తీసుకువచ్చిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వాణిజ్య సంస్థల ప్రతినిధులతో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వేణుగోపాలకృష్ణ, హోం శాఖ మంత్రి తానేటి వనితలతో కలిసి బుగ్గన సమావేశంలో పాల్గొన్నారు. చిత్తూరు, అనంతపురం జిల్లాల నుంచి చింతపండుపై జిఎస్‌టిని మినహాయించాలనే ప్రతిపాదనలపై అనేక విధాలుగా పరిశీలన, పరిశోధన చేశామన్నారు. నిత్య ఆహార తయారీలో భాగమైన చింతపండుపై పన్ను మినహాయించడంలో విజయం సాధించామన్నారు. మామిడిపండు, గుజ్జు, ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కహాల్ సహా అనేక స్థానిక ఉత్పత్తులపై పన్ను మినహాయింపులు, సంస్కరణలు, పన్ను తగ్గింపులు, సవరణలు, ఫిట్ మెంట్ సాధించుకున్నది దేశంలో ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని అన్నారు. మూడేళ్లలో చేసిన కసరత్తు, కషి వాణిజ్యవేత్తల పట్ల ప్రభుత్వ స్నేహపూర్వక శైలి ఇందుకు నిదర్శనం అన్నారు. పన్నులకు సంబంధించి దేశవ్యాప్తంగా ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందుల పరిష్కారంలో ఎపి ముందంజలో ఉందని స్పష్టం చేశారు. ఢిల్లీలో ఇటీవల పన్నుల విధానం, సంస్కరణలపై చేసిన ప్రజంటేషన్ చూసి ఆంధ్రప్రదేశ్ పనితీరులో అన్ని రాష్ట్రాల కన్నా బాగుందని కేంద్ర ఆర్థిక శాఖ మెచ్చుకుందని తెలిపారు. అధికారుల తప్పిదాల ప్రభావం లేకుండా ఎపి అభివద్ధి చేసిన టూల్ యావత్ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ట్రెజరీ అడ్వైజరీ కమిటీ నిర్వహణ, మానవ తప్పిదాలపై స్పందన, అధికారులకు శిక్షణ లేకపోవడం వల్ల వాణిజ్య పన్నుల శాఖ అధికారులు గత ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు.

ట్రేడ్ అడ్వైజరీ కమిటీ ప్రతి మూడు నెలలకోసారి ఏర్పాటు చేసుకుని ఎప్పటికప్పుడు వ్యాపారులకు తలెత్తే ఇబ్బందులను తొలగించే దిశగా అడుగులు వేస్తున్నట్టు తెలిపారు. డిపార్ట్‌మెంట్‌కు డీలర్‌కు మధ్య మంచి సంబంధాలుండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పన్ను ధరలు, విధానాలు కౌన్సిల్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పన్నుల అమలు విషయంలో డీలర్ ఫ్రెండ్లీగా ఉండాలనేదే సిఎం జగన్ మోహన్ రెడ్డి ఆశయమని పేర్కొన్నారు.

వాణిజ్య పన్నుల శాఖ ముఖ్య కమిషనర్ గిరిజా శంకర్ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని 'మోడల్ ఎనలిటిక్స్ సిస్టం' ఎపిలో ఏర్పాటు చేసామన్నారు. రాష్ట్ర ఖజానాకు నష్టం కలగని విధంగా వాణిజ్యవేత్తలు, పన్నుదారులకు ఇబ్బందలేని వ్యవస్థను నెలకొల్పామన్నారు. అడిషనల్ కమిషనర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో డేటా ఎనలిటిక్స్ వింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఐటి టూల్స్ సహకారంతో అధిక పన్నులు, మినహాయింపులు లేకుండా పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని వినియోగించుకుంటూ గతేడాది కాలంలో అనవసర ఇబ్బందులు లేకుండా పన్నుదారులకు ఉపశమనం కలిగించామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాకినాడ ఎంపీ వంగా గీత, రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిళరెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్, ఎంఎల్ఎలు జక్కంపూడి రాజా, తలారి వెంకట్రావు, ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

ప్రభుత్వాసుపత్రిలో రోగుల అవస్థలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రభుత్వాసుపత్రిలో రోగుల గంటలకొద్దీ నిలబడుతూ అనేక అవస్థలు పడుతున్నారని, వారికి కనీసం కూర్చోవడానికి బెంచీలు లేవని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.రాజులోవ అన్నారు. గురువారం రాజమహేంద్రవరం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిని రాజులోవ సందర్శించారు. రోగుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పలు విభాగాల వద్ద రోగులు తమ సమస్యను వైద్యులకు చెప్పేందుకు గంటల తరబడి నిలబడి, కనీసం కూర్చోవడానికి బెంచీలు లేకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. నిలబడలేని కొంతమంది రోగులు నేలపైనే కూర్చొంటున్నారు. నూతన జిల్లా ఏర్పడ్డాక జిల్లా ప్రభుత్వాసుపత్రికి రోగుల తాకిడి పెరిగిందని, ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, స్కానింగ్ వద్ద రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారని చెప్పారు. స్కానింగ్ యంత్రాలు తగినన్ని లేకపోవడంతో డాక్టర్ స్కానింగ్ రాసిన తరువాత కనీసం 5 రోజుల వరకూ పడుతోందన్నారు. ఒపి చీటీలో రాసిని రూమ్ నంబర్ లేక ఆసుపత్రంతా రోగులు తిరుగుతున్నారన్నారు. వారికి సరైన సమాచారం ఇచ్చేవారు లేరన్నారు. అధికారుల సమన్వయ లోపానికి రోగులు బలవుతున్నారని చెప్పారు. వెంటనే ఆసుపత్రి ఉన్నతాధికారులు ఆసుపత్రిలో కనీస సదుపాయల కల్పనకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

అక్రమ సస్పెన్షన్లపై ఉపాధ్యాయుల నిరసన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులపై విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ తీరును నిరసిస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో పదో తరగతి పరీక్షల పేపర్ల వాల్యుయేషన్ కేంద్రం వద్ద భోజన విరామ సమయంలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ధర్నా చేశారు. ఫ్యాప్టో చైర్మన్ పి.జయకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు విలువ ఉన్నప్పుడే మంచి విలువలున్న భావి సమాజం ఏర్పడుతుందని పేర్కొన్నారు. సకాలంలో పాఠ్యపుస్తకాలు అందజేయకుండా, నాణ్యత లేని బ్యాగులు, బూట్లు అందజేసి వాటికి బాధ్యత వహించాల్సిన ఉన్నతాధికారులు క్రింది స్థాయిలో ఉన్న విద్యాశాఖ అధికారులను, ఉపాధ్యాయులను బాధ్యులుగా చేసి సస్పెన్షన్ చేయడం దారుణం అన్నారు. ఈ అక్రమ సస్పెన్షన్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారుల పట్ల ప్రవీణ్ ప్రకాష్ వ్యవహారశైలిని తీవ్రంగా వ్యతిరేకించారు. ఫ్యాప్టో కార్యవర్గం డి.దుర్గారావు, ఉదయ బ్రహ్మం, డేనియల్ షరీఫ్ తదితరులు ప్రసంగించారు. ఇకనైనా ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులపై ప్రవీణ్ ప్రకాష్ నియంతృత్వ ధోరణి విడనాడాలని పేర్కొన్నారు. లేకుంటే భవిష్యత్తులో భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. సిపిఎస్ రద్దు చేయాలని, ఒపిఎస్ పునరుద్ధరించాలని విద్యా శాఖలో సమస్యలు వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు.

క్యాన్సర్ బాధితునికి సాయం

ప్రజాశక్తి-తాళ్లపూడి

విద్య వైద్య అవసరాలతో పాటు ప్రజలకు అవసరమైన సేవలు అందిస్తున్న మానవత సేవా సంస్థలో ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకుని సమాజ సేవకు సహకరించాలని మండల మానవత శాఖ అధ్యక్షులు జోడాల వెంకటేశ్వరరావు కోరారు. క్యాన్సర్‌తో బాధ పడుతున్న తుపాకులగూడెంకు చెందిన గంగనకుర్తి రత్నాజీరావుకు గురువారం రూ.ఐదు వేల ఆర్థిక సహాయాన్ని అందజేవారు. ఈ కార్యక్రమంలో వి.చంద్రయ్య కోశాధికారి సిహెచ్. ఆంజనేయులు, ఇసి సభ్యుడు సనపల రాజశేఖర్, చంద్రధర గుప్త పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-కడియం

మాధవరాయుడుపాలెం పంచాయతీ చైతన్య నగర్‌లో మాజీ సర్పంచ్ సంగీత సత్యనారాయణ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను వైసిపి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు గురువారం ప్రారంభించారు. తొలుత దివంగత సంగీత సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా చందన మాట్లాడుతూ సుమారు 49 టీములు తూర్పు గోదావరి జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నాయని, ఎండలు ఎక్కువగా ఉన్నందున అందరూ తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగీత వెంకటేశ్వరరావు, ఎంపిటిసి రాణా హరిశ్చంద్ర, సంగీత రవి, సింగన చంద్రరావు, బంగార్రాజు, శివరాం, సతీష్ పాల్గొన్నారు.

వేమగిరిలో టిడిపి మహానాడు

ప్రజాశక్తి-కడియం

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడుకు వేదిక ఖరారయ్యింది. తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం వేమగిరి నాలుగు లైన్ల జాతీయరహదారి పక్కన గల స్థలంలో మహానాడు నిర్వహణకు ఏర్పాట్లు సాగుతున్నాయి. సుమారు 38 ఎకరాల విస్తీర్ణం గల ఈ స్థలంలో మహానాడు నిర్వహించడానికి నిర్ణయించారు. జాతీయ రహదారిని ఆనుకొని సుమారు 100 ఎకరాల ఖాళీ ప్రదేశాలు పార్కింగ్‌గా వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

సత్ప్రవర్తన ఖైదీలకు ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

సత్ప్రవర్తన కలిగిన ఖైదీలకు ఉపాధి అవకాశాలను కల్పించడమే కాక వారి ఆసక్తిని బట్టి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని హోమ్ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. పోలవరం సబ్ జైలు వద్ద జైళ్ల శాఖ నిర్వహించే పెట్రోల్ బంక్‌ను గురువారం మంత్రి ప్రారంభించారు. పోలవరం వంటి ఏజెన్సీ ప్రాంతంలో హెచ్‌పిసిఎల్ సంస్థ జైళ్ల శాఖతో కలిసి పెట్రోల్ బంక్ నిర్వహించడం శుభపరిణామం అన్నారు. ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చొరవ కారణంగా జైళ్లలో పరిశుభ్రత పెరిగిందని, విశాఖపట్నంలోని సెంట్రల్ జైలు దేశంలోనే రెండో పరిశుభ్రమైన జైలుగా గుర్తింపు సాధించిందని చెప్పారు. రాష్ట్రంలోని జైళ్లను సంస్కరణ కేంద్రాలుగా మార్చి ఖైదీల్లో పరివర్తన తేవడానికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. ఖైదీలకు ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. సత్ప్రవర్తన కలిగించేలా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల ద్వారా జైళ్లలోని ఖైదీలకు వారి ఆసక్తి, అనుభవాన్ని బట్టి శిక్షణా తరగతులు నిర్వహించడమే కాక తర్వాత వారికి ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తున్నామన్నారు. శిక్ష అనుభవిస్తున్న ఖైదీలందరూ చెడ్డవారు కాదని.. క్షణికావేశంలో చేసిన తప్పుల వల్ల నేరస్తులుగా శిక్షను అనుభవిస్తారని తెలిపారు. అలా ఏదో ఒక నేరం చేసి జైలుకు వచ్చిన వ్యక్తులు జైలు నుంచి బయటకు వెళ్లేటప్పుడు గత జీవితాన్ని పూర్తిగా మరిచిపోయి నూతన జీవితాన్ని ప్రారంభించేలా వారిలో మార్పు వచ్చేలా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని సబ్ జైళ్లలో ఖైదీల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి, వాటి ద్వారా శిక్షణ ఇచ్చి అనేక మంది ఖైదీలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జైళ్ల శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించిన ఈ పెట్రోల్ బంకుతో కలిపి మొత్తం 17 పెట్రోలు బంకులు నడుస్తున్నాయని వెల్లడించారు. వీటి ద్వారా వచ్చే ఆదాయాన్ని ఖైదీల ఆర్థికాభివద్ధికి, సంక్షేమానికి వినియోగిస్తున్నామని హోమ్ మంత్రి తెలిపారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఖైదీల వేతనాలను పెంచిందని తెలిపారు.

పెట్రోలు బంకును ప్రారంభిస్తున్న మంత్రి వనిత

కొత్తతుంగపాడులో గడప గడపకూ..

ప్రజాశక్తి-రాజానగరం

మండలంలోని కొత్తతుంగపాడులో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్ఎ జక్కంపూడి రాజా గురువారం పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ గ్రామంలో రూ.3.74 కోట్ల డ్రైనేజీ పనులు, వివిధ అభివద్ధి పనులు చేపడుతున్నారన్నారు. జల జీవన్ మిషన్ పథకంలో రూ.48 లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపడుతున్నామని, ఇంటింటికి తాగు నీరు అందించడం జరుగుతుందన్నారు. రూ.75 లక్షలతో గ్రామ సచివాలయం,రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలను నిర్మించారన్నారు. రజకుల సంక్షేమ కోసం రూ.12 లక్షలతో కమ్యూనిటీ హాలును నిర్మిస్తున్నామని చెప్పారు. మండల పరిషత్ పాఠశాలను నాడు-నేడు పథకంలో రూ.17 లక్షలతో ఆధునికీకరణ పనులు చేపట్టమన్నారు. రూ.45 లక్షల నిధులతో వివిధ సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. ఆయన వెంట జెడ్‌పిటిసి వాసంశెట్టి పెదవెంకన్న, మందారపు వీర్రాజు, గంగిశెట్టి సోమేశ్వరరావు, వేమగిరి కృష్ణ, గండి నానిబాబు, కోలపాటి వెంకన్న పాల్గొన్నారు.

దళిత శ్మశాన వాటిక పరిశీలన

ప్రజాశక్తి-పెరవలి

మండలంలోని ఖండవల్లిలో ఆక్రమణకు గురవుతున్న దళితుల శ్మశాన వాటికను కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జువ్వల రాంబాబు గురువారం పరిశీలించారు. మట్టి సమాధులను దున్నేసి సాగు భూమిగా మార్చుతున్న సమయంలో గ్రామ పెద్దలు దళిత యువకులు ప్రతిఘటించి తహశీల్దారు, పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనితో అధికార యంత్రాంగం అప్రమత్తమై. సర్వే జరుపుతున్నామన్నారు. ఆక్రమణ చెయ్యడం వాస్తవమని తేలిందన్నారు. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని తక్షణం భూమిని దళితులకు అప్పగించాలని రాంబాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బద్దా జాన్, తానేటి శ్రీను, మంగం రామారావు, గుమ్మడి వెంకటేశ్వరరావు, కుంచే నానిబాబు, బద్ధా రాజు, పల్లేటి సత్తిబాబు పాల్గొన్నారు.

ఆలయ భూముల పరిశీలన

ప్రజాశక్తి-బిక్కవోలు

బలభద్రపురం శివారు కానేడు రోడ్డులో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ భూములను మాజీ ఎంఎల్ఎ నల్లమిల్లి రామకష్ణారెడ్డి గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో దేవస్థానం భూములను కూడా వదలి పెట్టకుండా గ్రావెల్ తవ్వుకుని అమ్ముకునే విధంగా ఎంఎల్ఎ పరిపాలన కొనసాగుతోందన్నారు. రామలింగేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన దాదాపు ఆరు ఎకరాల భూమిని వేలంలో పాడుకున్న వ్యక్తి శిస్తు దేవస్థానం అధికారులకు చెల్లించలేదన్నారు. అది దేవస్థానం ఆస్తులను, దేవస్థానం ఆదాయాలను ఈ విధంగా కొల్లగొట్టే వ్యక్తులకు ఎంఎల్ఎ ఎందుకు సహకరిస్తున్నారని ప్రశ్నించారు. ఆ భూముల్లో గ్రావెల్ తవ్వకుని అమ్ముకునే దుర్మార్గానికి పాల్పడుతున్నారన్నారు.

కార్టూ'నిజం'



అంబేద్కర్ గురుకుల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గోపాలపురం

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల స్కూల్ విద్యార్థులు సీనియర్ ఇంటర్ ఫలితాల్లో ద్వితీయ స్థానంలో నిలిచినట్టు కళాశాల ప్రిన్సిపల్ ఉమాదేవి తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి విద్యార్థిని కె.మౌనిక 968 మార్కులు, కె.లావణ్య బైపిసి 956 మార్కులు, ఇంటర్ మొదటి సంవత్సరంలో జి.వెన్నెల, కె.కష్ణవేణి 438, ఇ.సునీత 419 మార్కులు సాధించినట్టు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థిని దారం సత్య కీర్తి 907 మార్కులతో కళాశాల ప్రథమ స్థానంలో నిలిచింది. ఆమెను కళాశాల విద్యా కమిటీ చైర్మన్ వెలగా శ్రీరామ్మూర్తి, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో శశి సత్తా

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

ఇంటర్మీడియట్ ఫలితాల్లో శశి విద్యార్థులు తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి రవికుమార్ మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ ఎంపిసిలో మట్టా నవ్యశ్రీ, యాతం లక్ష్మీ ప్రసన్న 988 మార్కులు, బైపిసిలో ప్రసన్న 984 మార్కులను సాధించారన్నారు. జూనియర్ ఎంపిసిలో కరణం యశ్వంత్ నాయుడు, బి.పార్వతి, ఎ.రత్న రిషిక, కె.సాయి ప్రకాష్ 465 మార్కులు పొందారన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులను శశి విద్యాసంస్థల వైస్ చైర్మన్ బూరుగుపల్లి లక్ష్మీ సుప్రియ అభినందించారు.

చర్చిపేట బాలిక శ్రీవల్లి ప్రతిభ

ప్రజాశక్తి-నిడదవోలు

చర్చి పేటకు చెందిన పిట్టా నాగ రమణ, నాగరాజు కుమార్తె ఎస్ఎఫ్ఎస్ కాలేజీ విద్యార్థిని పిట్టా శ్రీవల్లి (బైపిసి) ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో 977 మార్కులు సాధించి కాలేజీలో ద్వితీయ స్థానంలో నిలిచింది. గురువారం పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం కెవిపిఎస్ ఆధ్వర్యంలో కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు. విజ్ఞాన కేంద్రం సభ్యులు జువ్వల రాంబాబు పిట్టా శ్రీవల్లిని అభినందించి సత్కరించారు. ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, టి.సర్వేశ్వర రావు, టి.నానీ, పిట్టా నాగరమణ, అశోక్, పార్వతి, బాల రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

యర్నగూడెం విద్యార్థిని సత్తా

ప్రజాశక్తి-దేవరపల్లి

మండలంలోని యర్నగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో 939 మార్కులు సాధించి విద్యార్థిని కోనా హారిక తన ప్రతిభను చాటుకుంది. గ్రామ సచివాలయంలో సర్పంచ్ అధ్యక్షతన గురువారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ప్రైవేట్ కళాశాలలకు దీటుగా మార్కులు సాధించిన హారికను సర్పంచ్ బొంత భరత్ బాబు అభినంధించారు.

ఎస్‌కెవిటిలో విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది

ఎస్‌కెవిటి విద్యార్థినులకు అభినందన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తా చాటారని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాఘవకుమారి తెలిపారు. వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థినిలు ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకుని క్రమశిక్షణతో చదువుకుని ప్రతిభ కనపరిచారని తెలిపారు. సీనియర్ ఇంటర్ విద్యార్థినిలు ఆర్.నిహారిక 983, అమీనాఖాన్ 952, దీవెన జ్యోతి 930, సిహెచ్.అమూల్య 929, లావణ్య 929, సిరియో గ్లాడ్స్ 928, ప్రసన్న 915, స్రవంతి 901 మార్కులతో ప్రతిభను చాటారు. విద్యార్థులను అధ్యాపక, సిబ్బంది, కళాశాల ప్రత్యేకాధికారి డాక్టర్ సిహెచ్.కృష్ణ అభినందించారు.



సబ్ స్టేషన్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డిఒ మల్లిబాబు

సబ్ స్టేషన్ భూమిపై ఆర్‌డిఒ విచారణ

ప్రజాశక్తి-గోపాలపురం

కోమటికుంట విద్యుత్ సబ్ స్టేషన్ భూమి వివాదంపై ఆర్‌డిఒ మల్లిబాబు గురువారం విచారణ చేపట్టారు. అనంతం విలేకరులతో ఆయన మాట్లాడుతూ 2007లో కోమటికుంట పంచాయతీలోని 53/2 అనే సర్వే నంబర్‌లో పంచాయతీ ప్రభుత్వ పోరంబోకుగా గుర్తించి చేసిన తీర్మానంతో 33 కెవి సబ్ స్టేషన్ నిర్మించారన్నారు. సబ్ స్టేషన్ నిర్మించిన భూమి తమదేనని మల్లిపూడి భాస్కరరావు, కుటుంబికులు కోర్టును ఆశ్రయించారన్నారు. దీనిపై 2021లో కోర్టు జడ్జిమెంట్ వచ్చిందని, దీనిపై కలెక్టర్ ఆదేశాల మేరకు సబ్ స్టేషన్ నిర్మించిన స్థలాన్ని పరిశీలించి కొలతలు వేశారన్నారు. రైతులు తెలిపిన విధంగా రెండెకరాల భూమిలో సబ్ స్టేషన్ లేదని 33 సెంట్లలో మాత్రమే ఉందని తెలిపారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేసి నివేదికను కలెక్టర్‌కు సమర్పిస్తామని ఆయన తెలిపారు. తహశీల్దారు రవీంద్రనాథ్, ఎలక్ట్రికల్ ఇఇ వీరభద్రరావు, ఎడిఇ రవిశంకర్, ఎఇ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

అదనపు కట్నం కోసం వేధింపులు... ఐదుగురిపై కేసు నమోదు

ప్రజాశక్తి - యానాం

అదనపు కట్నం కోసం ఓ మహిళను వేధిస్తున్న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శేరు నూకరాజు తెలిపారు యానాం గుమ్మళ్ల వీధికి చెందిన ఆకులు నాగాదేవిని అమలాపురం తన అత్తవారింట్లో అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని తెలిపారు. ఆమె తల్లిదండ్రులను బెదిరింపులకు పాల్పడుతు న్నారన్నారు. ఆకుల నాగాదేవి ఫిర్యాదు మేరకు భర్త గుండుమోగుల నాగబాబు, అత్త ఆదిలక్ష్మి, గొల్ల సూర్యకళ, గొల్ల దురా ప్రసాద్, గుండుమోగుల సూర్యకాంతంపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. భర్త గుండుమోగుల నాగ బాబును అరెస్ట్‌చేసి రిమాండ్ విధించినట్లు తెలిపారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గోపాలపురం

జగన్నాధపురం గ్రామంలో లారీ ఢీకొని ఒక వ్యక్తి మతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జీలుగుమిల్లి మండలం పూచికపాడు గ్రామానికి చెందిన చందమాల రాజేంద్రప్రసాద్ (48) రాజమహేంద్రవరం వెళ్లి తిరిగి బైకుపై వస్తుండగా జగన్నాథపురం బస్టాండ్ సమీపంలో జంగారెడ్డిగూడెం వైపు నుంచి వస్తున్న లారీ వేగంగా ఢీకొనడంతో రాజేంద్ర ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ కె.రామకష్ణ తెలిపారు.

కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

ప్రజాశక్తి-నిడదవోలు

శెట్టిపేట గ్రామంలో ఉన్న లాకుల వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గురువారం స్వాధీనం చేసుకున్నట్టు నిడదవోలు టౌన్ ఎస్ఐ పి.నాగరాజు తెలిపారు. మతుని వయసు సుమారు 60 సంవత్సరాలు ఉండొచ్చని, వంటి మీద తెల్ల షర్టు, స్టార్ బొమ్మతో ఉన్న నిక్కరు ఉన్నాయని, ఎవరైనా గుర్తిస్తే 9440796660 నెంబరుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్ఐ పి.నాగరాజు తెలిపారు.

ట్రైనీ కలెక్టర్ ప్రఖర్‌జైన్‌కు వీడ్కోలు సత్కరిస్తున్న సిబ్బంది

ట్రైనీ కలెక్టర్‌కు సత్కారం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్‌గా ఇండిపెండెంట్ చార్జి తీసుకుని 27 రోజులు శిక్షణను పూర్తిచేసుకున్న ట్రైనీ కలెక్టర్ ప్రఖర్ జైన్ ఐఎఎస్‌కు గురువారం సాయంత్రం మండల తహశీల్దార్ లక్ష్మీనరస కుమారి అధ్యక్షతన ఆయనను పూలమాలలు, దుశ్శాలువాలతో, మెమెంటోలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఆర్ శ్రీనివాసు, మండల ఆర్.ఐ రాజేష్, సర్వే డిప్యూటీ తహశీల్దార్, మండల సర్వేయర్, మండల పరిధిలో విఆర్‌ఒలు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

యానాం వార్తలు

ఎంఎల్ఎ అశోక్ ను సత్కరిస్తున్న మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్

ఎంఎల్‌ఎను కలిసిన కమిషనర్

ప్రజాశక్తి - యానాం

స్థానిక ఎంఎల్ఎ కార్యాలయంలో ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌ను నూతన మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం యానం సమస్యలపై చర్చించారు. . డిజిటల్ క్యాంపైనింగ్ ద్వారా పారిశుధ్యం, ప్లాస్టిక్ వినియోగం, పరిస రాల పరిశుభ్రత వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, సమ స్యలపై తక్షణ చర్యలు చేపడతామని మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్ ఎంఎల్ఎకు తెలిపారు. అనంతరం ఎంఎల్ఎ అశోక్ మున్సిపల్ కమిషనర్‌ను సత్కరించారు.కార్యక్రమంలో మేనేజర్ ఖండవల్లి రామకృష్ణ, ఎఇ రాము పాల్గొన్నారు.

డ్రెయినేజీలు, రోడ్లు నిర్మించాలని వినతి

స్థానిక అబ్దుల్ కలాం నగర్,మట్టా గార్డెన్, బుల్లియ్య గార్డెన్ తదితర వీధుల్లో డ్రెయిన్లు, రోడ్లు విద్యుత్ పోల్స్ లేక ఇబ్బందులు పడుతున్నామని వెంటనే నిర్మాణం చేపట్టాలని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌ను గురువారం గ్రామస్తులు వినతి పత్రం అందించారు. దీనిపై ఎంఎల్ఎ అశోక్ సానుకూలంగా స్పందించి, త్వరలో సమస్యలకి పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారని మట్టా సురేష్, మన్నే మురళి తెలిపారు.

ఆలయ నిర్మాణ ప్లాన్ ను వివరిస్తున్న మల్లాడి కృష్ణారావు

త్వరలో వెంకన్న ఆలయ నిర్మాణం

భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తున్నట్లు పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి, టిటిడి పాలకమండలి సభ్యులు మల్లాడి కృష్ణారావు తెలిపారు. గురువారం ఆలయ ప్రాంగణంలో ఆలయ నిర్మాణ కమిటీ ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలయ నిర్మాణం టీటీడీ పర్యవేక్షణలో రెండు దశలుగా నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు టెండర్ పూర్తి చేసుకుందని శ్రీవాణి ట్రస్టు ద్వారా 3 కోట్లు, భక్తులు విరాళాలు నుండి రూ.2 కోట్ల 71 లక్షలు మొత్తంగా 5. 71 కోట్లు టిటిడికి జమ చేసినట్టు తెలిపారు. కాంట్రాక్టర్ నట రాజన్ ఆధ్వర్యంలో 9 నెలల లోపు మొదటి దశ నిర్మాణం పూర్తి చేయాల్సి ఉందని, వారం రోజుల్లో వర్క్ ఆర్డర్ ఇవ్వనున్నట్లు తెలిపారు. రెండవ దశ పూర్తి చేయడానికి మూడు కోట్ల రూపాయలు విరాళాల ద్వారా సేకరిస్తామన్నారు. సమావేశంలో మంచాల సత్యసాయి కుమార్, మల్లాడి శామ్యూల్, గుత్తుల రామారావు, కాపగంటి ఉమాశంకర్, కాదా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ అశోక్ ని కలిసిన రీజెన్సీ ప్రిన్సిపాల్

ఇంటర్ ఫలితాల్లో రీజెన్సీ విద్యార్థుల ప్రతిభ

యానాం పరిధిలోని రీజెన్సీ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ ప్రసాద్ తెలిపారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపిసిలో 463 మార్కులతో, ఎ.నివేత, బైపిసిలో 430 మార్కులతో ఎన్ జెస్సికాలు రీజియన్‌లో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. ఇంటర్ సెకండియర్ బైపిసిలో 985 మార్కులతో టి తేజస్విని రీజియన్ టాపర్‌గా నిలిచిందన్నారు. ఆర్.ఉక్తాముల్, వి.శ్రావణి, దీపిక, తనై, గీతాంజలి, ప్రేరిత, ప్రియా, మిధుల, ఉదయ సాయి, పూర్ణిమ, కార్తీక్, హేమంత్‌లు అత్యధిక మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోకుని కలిసి సత్కరించారు. అనంతరం ఎంఎల్ఎ అశోక్ విద్యార్థినీ విద్యార్థులను, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను, అభినందించారు.

రీజియన్ టాపర్‌గా కామిశెట్టి వీరప్రదీప్తి

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో శ్రీసాయి జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ లావరాజు తెలిపారు. సెకండ్ ఇయర్ ఎంపిసిలో కామిశెట్టి వీర ప్రదీప్తి 986 మార్కులతో రీజియన్ టాపర్‌గా నిలిచిందన్నారు. అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ నల్లం నాగబాబు, డైరెక్టర్ నల్లం రాము, అధ్యాపకులు అభినందించారు.

డ్రెయినేజీలను పరిశీలిస్తున్న ఆర్ఎఒ మునిస్వామి

డెంగీ ప్రభావిత పాంతాల్లో ఆర్ఎఒ పర్యటన

డెంగీ ప్రభావిత ప్రాంతాల్లో గురువారం ఆర్ఎఒ మునిస్వామి పర్యటించారు. మెట్టకూరు ఫిషర్మన్ పేట, రమాబాయి నగర్ వాసులు డెంగీ వ్యాధితో ఇబ్బం దులు పడుతున్నారని, చెత్తాచెదారంతో, డ్రెయినేజీలు అస్తవ్యస్తంగా ఉండటం వల్లే దోమలు పేరుకుపోయి డెంగీ వ్యాధి బారిన గ్రామస్తులు పడుతున్నారని ఫిర్యాదులు అందాయి. దీంతో ఆయా గ్రామాల్లో ఆర్ఎఒ మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్, హెచ్‌ఆర్ స్క్వేర్ సంస్థ సభ్యులతో కలిసి అపరిశుభ్రంగా ఉన్న డ్రైనేజీలను పరిశీలించారు. పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఓల్డ్ ఏజ్ హోమ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో బ్లీచింగ్, పొగ గొట్టం ద్వారా దోమల నివారణకు చర్యలు చేపట్టారు.

సమాజమార్పులో సంపాదకుల పాత్ర కీలకం

ప్రజాశక్తి - కాకినాడ

సమాజానికి మార్పునకు ఉపయోగ పడే వార్తలను అందించడంలో సంపాదకుల పాత్ర అత్యంత కీలకమని కాకినాడ జెఎన్‌టియుకె ఉపకులపతి డాక్టర్ జివిఆర్ ప్రసాద్‌రాజు అన్నారు. క్యాంపస్ సెనేట్ హాలులో గురువారం ఎడిటర్స్ అసోసియేషన్ ఆవిర్భావ లోగో ఆవిష్కరణ మహోత్సవాన్ని విసి ప్రసాదరాజు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రాజు మాట్లాడుతూ విలేకరులు సేకరించిన వార్తలను ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజాహితానికి ఉపయోగపడే విధంగా మార్పు చేయడంలో పత్రిక సంపాదకుల పాత్ర చాలా కీలకమన్నారు. ఆవేశ పూరిత వార్తలు రాయవద్దని, ఆలోచన పూర్వకంగా రాసి మన్ననలను పొందాలని విసి సూచించారు. అనంతరం విసి ప్రసాద్‌రాజు సమక్షంలో ఎడిటర్స్ అసోసియేషన్ లోగోను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘాలు, యూనియన్ నాయకులు పురె శ్రీనాథ్, వల్లూరు నానాజీ, కే జయశ్రీను, శ్రీధర్ పితాని రాము, పిఎస్ఎం కృష్ణంరాజు, డి అంజిబాబు, పెంటపాటి చంద్రశేఖర్, ఎం.శివరామకృష్ణ, డి మోహన్, జి శోభన్‌బాబు, దుర్రాని, వర్మ, వి దుర్గారావు, వైసీపీ నాయకులు జె.రామశర్మలు సలహాలు సూచనలు అందజేశారు. అనంతరం సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణపై చర్చించి సలహాలను తీసుకున్నారు.

లోగోను ఆవిష్కరిస్తున్న విసి ప్రసాదరాజు

అధికార పార్టీ సత్కరించడం మంచి సంప్రదాయం

ఎంఎల్‌సి చిక్కాల

ప్రజాశక్తి - కాకినాడరూరల్

ఎంఎల్‌సిగా పదవీ విరమణ చేయనున్న తనును అధికార పార్టీ తరపున మంత్రులు దాడిశెట్టి రాజా, సిదిరి అప్పలరాజు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు, స్థానిక ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు సత్కరించడం రాజకీయాలలో మంచి సంప్రదా యమని ఎంఎల్‌సి చిక్కాల రామచంద్రరావు ఆనందం వ్యక్తం చేశారు. రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంఎల్ఎ చిక్కాల రామచంద్రరావు ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్‌పి సమావేశంలో చైర్ పర్సన్, జడ్‌పిటిసి సభ్యులు కూడా తనను సత్కరించడం అభినందనీయమని అన్నారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు త్రికరణ శుద్ధిగా ప్రజలకు సేవ చేస్తానన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కుల, మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా మెలిగే ప్రజా సేవకుడు చిక్కాల రామచంద్రరావు అని అన్నారు. నియోజకవర్గంలో అడుగడుగునా ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టడంతో తాళ్ళరేవు ఎంఎల్‌ఎగా ఐదుసార్లు, మంత్రిగా రెండుసార్లు సేవలు అందించారని అన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఏదో చేయాలనే తపనతో పనిచేసిన నిరాడంబర రాజకీయ నేత చిక్కాల అని తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ సమకాలీన రాజకీయ నాయకులలో చిక్కాలది ఒక ప్రత్యేక స్థానమని అన్నారు. కార్యక్రమంలో రవిశంకర్ పట్నాయక్, చింతపల్లి సుబ్బారావు, ఓం నమశ్శివాయ, రేలంగి బాపిరాజు, డాక్టర్ శిరీష, అడబాల సత్యనారాయణ, పార్థసారథి, రాఘవరావు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి చిక్కాలను సన్మానిస్తున్న అడబాల ట్రస్ట్ సభ్యులు

వనమహోత్సవంలో మొక్కలు నాటుతున్న దేవస్థానం అధికారులు

సత్య దేవుని మాన్యాల్లో వనమహోత్సవం

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం సత్యదేవుని మాన్యంలో దేవస్థాన అధికారులు వేల సంఖ్యలో మొక్కలు నాటి వనమహోత్సవం నిర్వహించారు. గురువారం అన్నవరం జాతీయ రహదారి పక్కన సత్యదేవుని డిగ్రీ కళాశాల సమీపంలో భూముల్లో స్వామి నిత్య వైదిక పూజలకు అవసరమయ్యే మారేడు, జమ్మి, తులసి వంటి వివిధ రకాల సుమారు 500 మొక్కలు నాటించారు అదేవిధంగా త్వరలో 10 గ్రామాల్లో దేవస్థానం సంబంధించిన సుమారు 100 ఎకరాల భూముల్లో కూడా ఈ విధమైన మొక్కలు నాటించేందుకు ప్రణాళిక కూడా సిద్ధం చేస్తున్నామని ఇఒ ఆజాద్ స్పష్టం చేశారు

పైడా వింగ్స్ ప్రారంభిస్తున్న అతిథులు.

పైడా వింగ్స్ 2К23 ప్రారంభం

ప్రజాశక్తి- తాళ్లరేవు

పైడా విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే పైడావింగ్స్ 2К.23 గురువారం సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ జె. రంగలక్ష్మి దేవి, చైతన్య విద్యా సంస్థల ఎజిఎం. ఎం.హరిప్రసాద్ లు జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మెగా టెక్నికల్, స్పోర్ట్స్, అండ్ కల్చరల్ ఫెస్ట్ రెండు రోజులు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ సత్యప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా జె. డి. రంగలక్ష్మి మాట్లాడుతూ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు గ్రూప్స్ ప్రేపరషన్ కి సంబంధిచి సందేహాలను నివత్తి చేశారు. ఈ సందర్భంగా సెక్రటరీ శ్రీరామ్ దంపతులు అతిథులను దుశ్శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ నిత్యాశ్రీరామ్, డీన్ వీరభద్రరావు, రవీంద్రారెడ్డి, సూర్య ప్రకాష్, కేశవ్, సురేష్ ఇంజినీరింగ్, ఫార్మసీ, డిగ్రీ, డిప్లొమా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దస్తావేజు పడిపోయినది

నా క్లయింట్, తూ॥గో॥జిల్లా, రాజమహేంద్రవరం అర్బన్ కాపురస్తురాలు **మన్నె వెంకట సుబ్బారెడ్డి గారి భార్య మన్నె హేమలత గారు** నాకు ఇచ్చిన సంజాయిషీపై ఈ ప్రకటన జారీ చేయడమైనది.

నా క్లయింట్ ఆర్.ఎస్. నెంబర్ 669/2 లో పాలచర్ల గ్రామం, రాజానగరం మండలం, తూ॥గో॥జిల్లాలో గల భూమిని కొంతమంది రైతులతో కలిసి ఇండ్ల ప్లాట్లుగా విడదీసి, పాలచర్ల గ్రామపంచాయితీ ద్వారా డి. టౌన్ & కంట్రీ ప్లానింగ్, హైదరాబాద్ వారిచే దివి. 30-01-1992 సం॥ము తేదీన ఎల్.పి. నెంబర్: 37/93 ఇ, లే-అవుట్ ప్లాన్ ప్లాట్ నెంబర్: 35 ను, మన్నె వెంకట సుబ్బారెడ్డి గారి వద్ద రిజిస్టర్ **దస్తావేజు నెంబర్ 10240 ఆఫ్ 2013, తేదీ: 04-12-2013** న, విక్రయము పొంది, రాజానగరం ఎస్.ఆర్.ఒ.లో రిజిస్టర్ చేయించుకున్న దస్తావేజును రాజమహేంద్రవరం క్వారీ సెంటర్ నుండి దేవీచౌక్ సెంటర్‌కు సదరు దస్తావేజులు తీసుకుని జిరాక్స్ నిమిత్తం దివి. 24-04-2023 సం॥ము తేదీన ఉదయం సుమారు గం॥ 11.00 ని॥లకు మోటార్ సైకిల్‌పై వెనుక సీటులో కూర్చుని, సదరు దస్తావేజును తీసుకుని వెళ్ళుచుండగా మార్గ మధ్యలో సదరు దస్తావేజు పడిపోయినది. ఎంత వెదికినను నా క్లయింట్‌కు దొరకలేదు. సదరు దస్తావేజు ఎవరికైనను దొరికినచో నాకు వెంటనే తెలియజేయండి.

అల్లంకి రఘురామ్
అడ్వకేట్ & నోటరీ
పెద్దవీధి, జాంపేట, రాజమండ్రి
సెల్: 9247465589

నిధుల్లేక గ్రామాభివృద్ధి శూన్యం

మండల సమావేశంలో కాండ్రకోట సర్పంచ్ ఆవేదన

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రజా ప్రతినిధిగా గ్రామాభివద్ధికి పాటుపడాలని అనుకుంటున్నా పంచా యతీల్లో నిధులు లేవని గ్రామంలో అభివృద్ధి శూన్యమని ఈ పరిస్థితిలో గ్రామ స్వరాజ్యం ఎలా సాధ్యమవుతుందని కాండ్రకోట సర్పంచ్ మాకిరెడ్డి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఎంపిపి పెంకే సత్యవతి అధ్యక్షతన జరిగిన పెద్దాపురం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీలో నిధులు లేక గ్రామ పరిధిలో అభివద్ధి పనులు చేయలేకపోతు న్నామన్నారు. ఇదివరకు చేసిన పనులకు కూడా బిల్లులు మంజూరు కావడం లేదన్నారు. అభివద్ధికి సంబంధించి మంజూరైన పలు పథకాల నిధులు వెంటనే మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతి ఎంపిటిసి కుంచే బుచ్చిరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సంపూర్ణంగా తాగునీటినందించేందుకు ప్రారంభించిన జల జీవన్ మిషన్ పనులు నిలిచిపోవటంతో తమ గ్రామంలో తాగునీటి సమస్య ప్రారంభమైందన్నారు. వెంటనే ఈ పనులు ప్రారంభించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జడ్పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి లు మాట్లాడుతూ ప్రస్తుత వేసవిని దృష్టిలో పెట్టుకుని మండల పరిధిలోని 23 గ్రామాల్లో ఏ గ్రామంలోనూ మంచినీటి సమస్య లేకుండా అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభలో వివిధ శాఖల అధికారులు మండల పరిధిలో చేస్తున్న అభివద్ధి పనులను వివరించారు. సమావేశంలో ఎండిఒ కరక హిమ మహేశ్వరి, వైస్ ఎంపిపి మిరియాల రాజా, ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ జి.ఉష, ఆర్డబ్ల్యుఎస్ జెఇ అప్పలరాజు, సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీల కార్యదర్శిలు పాల్గొన్నారు.

ఆత్మస్థయిర్యంతో సేవలు అందించాలి

ప్రజాశక్తి - కాకినాడ

నర్సింగ్ వృత్తిలో ఉన్న మహిళలు సేవాభావంతో, ఆత్మస్థయిర్యంతో సేవలు అందించాలని ఎంపి వంగా గీత అన్నారు. రాష్ట్రంలోనే మొదటిసారిగా కాకినాడ అపోలో ఆసుపత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో గురువారం ఇన్ఫెక్షన్లు వాటి నివారణ, రోగి సంరక్షణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలపై నర్సింగ్ అవగాహనా సదస్సు డి కన్వెన్షన్ హాలులో నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపి మాట్లాడుతూ రోగులకు సేవలు అందించడంలో వైద్య సేవలలో నర్సులు ప్రధాన పాత్ర పోషిస్తారని కొనియాడారు. మహిళలుగా ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలని సూచించారు. అపోలో సిఇఒ ఐ. వి.రమణ మాట్లాడుతూ ఇన్ఫెక్షన్ కంట్రోల్, ప్రివెన్షన్, రోగి సంరక్షణ పద్ధతులు గురించి తెలియజేయడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమ న్నారు. అపోలో డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పిపి.ఛటర్జీ, డాక్టర్ జేసన్, ఇండియన్ అనస్తీషియల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎస్.చక్రరావు, జిజిహెచ్ మాజీ సూపరింటెండెంట్ డా.ఎ ఎస్. కామేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆర్.రమేష్, నర్సింగ్ అండ్ మిడ్వైఫరీ కౌన్సిల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి. వల్లి తదితరులు ప్రసంగించారు. అపోలో నర్సింగ్ డైరెక్టర్ కెప్టెన్ మధుకర్ రే, రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 500మంది

ఎంపి గీతను సత్కరిస్తున్న అపోలో డైరెక్టర్ మధుకర్ రే

పోస్టల్ బాండ్ పోయినది

ముమ్మిడివరం మండలం, తానేలంక గ్రామస్తులైన బడుగు మేరీ రత్నం, భర్త: మోషే కు చెందిన పోస్టల్ బాండ్ పోయినది. పోస్టల్ బాండ్ నెంబర్: R-AP-VP-EA 194015. ది. 10-03-2023వ తేదీన బైక్‌పై తానేలంక నుండి ముమ్మిడివరం వస్తుండగా మార్గ మధ్యంలో పోస్టల్ బాండ్ పోయినది. దొరికినవారు ఈక్రింద తెలిపిన అడ్రస్‌కు అందజేయగలరు.

బడుగు మేరీ రత్నం
W/o. మోషే, డో.నెం. 6-107
చిన్నపేట, తానేలంక
ముమ్మిడివరం-533216
సెల్: 98484 57511

29న మండపేట కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - మండపేట

స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం 29వ తేదీ శనివారం 11 గంటలకు జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ పతివాడ నూకదుర్గారాణి తెలిపారు. ఈ సమావేశానికి కౌన్సిల్ సభ్యులు, అధికారులు విధిగా హాజరు కావాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సమావేశంలో చర్చించబోయే అంశాల అజెండాను విడుదల చేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని మడికి పోలింగ్ కేంద్రాన్ని గురువారం తాహశీల్దార్ ఐపి.శెట్టి పరిశీలించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఉన్న 62 పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామన్నారు. మార్పు చేర్పులపై కలెక్టర్‌కు నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఒలు సూర్యప్రకాష్, సుదర్శన్, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి-పెరవలి

మండలంలోని కానూరు విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఇఇ బి.వీరభద్రరావు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు కానూరు, కానూరు అగ్రహారం, నడుపల్లి, ఉసులుమర్రు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరి ఉండదని తెలిపారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం పురపాలక సంఘ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గురువారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో పలువురు మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోలమూరి శివాజీ, సత్తిబాబు, దొమ్మలపాటి మీనా ప్రియాంక, లోవరాజు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

50 మందికి దంత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - సీతానగరం

రఘుదేవపురంలో డాక్టర్ సత్యం రమేష్ బాబు ఆసుపత్రిలో గురువారం నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరంలో 50 మందికి వైద్య సేవలందించారు. డాక్టర్ సత్యం రమేష్ బాబు, రాజమండ్రికి చెందిన శ్రీ సాయిరాం డెంటల్ ఆసుపత్రి నుంచి డాక్టర్ రామ్ కుమార్, డాక్టర్ శ్రీలేఖ రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు అందజేశారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన వారిని పలువురు ఈ సందర్భంగా అభినందించారు. ఈ వైద్య శిబిరంలో సుధాకర్ ఈర్పిన, పరిమి వెంకటకృష్ణ, వై.వెంకటనారాయణ, కాండ్రు సుబ్బారావు, సత్యం రామకృష్ణ, కాండ్రు విశ్వనాథం, పరిమి రవి, వాసు, పిహెచ్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శెట్టిబలిజ సంఘం అధ్యక్షునిగా సాయిబాబు

ప్రజాశక్తి - ఆలమూరు

మండల శెట్టిబలిజ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా సూర్యారావుపేటకు చెందిన మాజీ సర్పంచ్ కాలా సాయిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం సూర్యారావుపేటలో జరిగిన మండల సమావేశంలో సంఘ కమిటీని ఎన్నుకున్నారు. సెక్రటరీగా గుత్తుల నాగరాజు, ఉపాధ్యక్షులుగా చెల్లబోయిన సింహాచలం, ట్రెజరర్ గా గుత్తుల విజయరాజు, జాయింట్ సెక్రటరీగా కుడిపూడి ధర్మరాజు, జాయింట్ ట్రెజరర్ గా గుత్తుల పవన్, గౌరవ సలహాదారులుగా యనమదల నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బిజెపితో దోస్తీకి బాబు తహతహ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

అధికారంలోకి వచ్చిన వెంటనే కర్ణాటక, తెలంగాణలో ముస్లిముల రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటించిన బిజెపితో దోస్తీకి చేయి చాపి చంద్రబాబు నీచ రాజకీయానికి పాల్పడుతున్నారని వక్ఫ్ బోర్డ్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఆరిఫ్ విమర్శించరాఉ. జాంపేటలోని తన కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా తన స్వార్థం కోసం ముస్లిం మైనార్టీల ప్రయోజనాలను పణంగా పెట్టడానికి ఎప్పుడూ వెనకాడరని, మతతత్వ బిజెపితో చెలిమి చేసేందుకు అర్రులు చాచే విధంగా ఆయన చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని చెప్పారు. తాను అధికారంలో ఉండగా మైనార్టీల సంక్షేమాన్ని ఏనాడూ పట్టించుకోని చంద్రబాబు ఎన్నికలు సమీపిస్తున్న వేళ తన సెక్యులర్ ముసుగును తొలగించి మతతత్వ నైజాన్ని బహిర్గతం చేసుకున్నారని దుయ్యబట్టారు.

జిల్లా జడ్జిగా సునీత గంధం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లా జడ్జిగా సునీత గంధం గురువారం జిల్లా కోర్టులో బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిజిస్ట్రార్ విజిలెన్స్ విభాగం నుంచి ఇక్కడికి ఆమె బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకూ జిల్లా జడ్జిగా బాధ్యతలు నిర్వర్తించిన ప్రత్యూష కుమారి బదలీపై వెళ్లారు. నూతన జడ్జిని కలిసి అధికారులు, సిబ్బంది, న్యాయవాదులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కడియం

కడియం కూరగాయల మార్కెట్ వద్ద దొడ్డా శ్రీను జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు దొడ్డా బాబి, దొడ్డా తాతాజీ గురువారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మాజీ ఎంపీ గిరజాల స్వామి నాయుడు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు పాల్గొన్నారు. గిరిజాల బాబు మాట్లాడుతూ దొడ్డా శ్రీను సమాజ సేవలో ముందుండేవారిని, వారి కుమారులు కూడా మంచి కార్యక్రమాలు చేయడం ఎంతో సంతోషం అన్నారు.

LAND FOR SALE

గురజనాపల్లి గ్రామం తాలూక ఉప్పలంక పంచాయతి ఏరియాలో **Survey No. 95/1 - 6679 Square yards** భూమి అమ్మకమునకు కలదు. ఆసక్తికరమైన పార్టీలు మాత్రమే సంప్రదించవలెను.

సెల్: 7799479888

పోస్టల్ బాండ్ పోయినది

ముమ్మిడివరం మండలం, తానేలంక గ్రామస్తులైన బడుగు మోషే, తండ్రి: తాతయ్య చెందిన పోస్టల్ బాండ్ పోయినది. పోస్టల్ బాండ్ నెంబర్ R-AP-VP-EA 194016. ది. 10-03-2023వ తేదీన బైక్‌పై తానేలంక నుండి ముమ్మిడివరం వస్తుండగా మార్గ మధ్యంలో పోస్టల్ బాండ్ పోయినది. దొరికినవారు ఈక్రింద తెలిపిన అడ్రస్‌కు అందజేయగలరు.

బడుగు మోషే
S/o. తాతయ్య, డో.నెం. 6-107
చిన్నపేట, తానేలంక
ముమ్మిడివరం-533216
సెల్: 98484 57511

పురపాలక సంఘ కార్యాలయం, మండపేట

ఆర్.ఓ.సి. నెం. 84/2022-A1 ది.27-04-2023

బహిరంగ వేలం నోటీసు

మండపేట పురపాలక సంఘమునకు చెందిన బురుగుంట చెరువు వద్ద మొదటి అంతస్తు నందు 1(SC), 5, 6, 7, 8 మున్సిపల్ పాత మార్కెట్ వద్ద మొదటి అంతస్తు నందు 1, 7 మరియు మున్సిపల్ ఆఫీసు ఎదురుగా IDSMT వద్ద 4, 10, 25 (ST) షాపులకు గెజిట్ 14/2013, ది.11-02-2013 నిబంధనల మేరకు స్వాధీనపరచిన కాలము నుండి 3 సంవత్సరముల కాలమునకు లీజుకు ఇచ్చుటకు ది. 06-05-2023వ తేదీ శనివారం ఉదయం 11.00 లకు పురపాలక సంఘ కార్యాలయము నందు బహిరంగ వేలం నిర్వహించబడును. సదరు వేలం నందు పాల్గొనదలచిన వారు ప్రథమ ధరావత్తు మరియు వేల్యూషన్ ధృవపత్రములతో వేలం నందు పాల్గొనవచ్చును. మిగిలిన వివరములు ఆఫీసు పనివేళలలో రెవెన్యూ విభాగం నందు స్వయంగా తెలుసుకొనవచ్చును.

సం/- **కమిషనర్,** మండపేట పురపాలక సంఘం

పిటిషను ప్రకటన

మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి సముఖమునకు

ఐ.ఏ. 121/2021
ఓ.యస్. 164/2021

వాది/ పిటిషనర్: గోకిన శివబాబు
ప్రతివాదులు/ రెస్పాండెంట్లు:
దొడ్డపునేని నారాయణరావు వగైరా

2వ ప్రతివాది/ 2వ రెస్పాండెంట్లు:
బేతిన రవీంద్రనాథ్, తండ్రి: వెంకటరాజు, 73 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 16-1-37/బి, బేతినవారి వీధి, సామర్లకోట, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు దావాలో ఇంజక్షన్ ఇప్పించమని పరిహారం నిమిత్తం మీ పయిన పై కోర్టులో వాది అనువారు పిటిషను దాఖలు చేసినందున అందుకు ఆక్షేపణలు తెలియజేయుటకు మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 08-5-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.

వాది తరపు అడ్వకేట్
సి.ఎస్.శ్యామసుందరమూర్తి (శ్యామ్)
అడ్వకేట్, డోర్ నెం.16-4-2, పల్నాటివారి వీధి
పెద్దాపురం, సెల్: 9849364451

దావా సమను ప్రకటన

మహారాజశ్రీ పెద్దాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి సముఖమునకు

ఓ.యస్. 164/2021

వాది: గోకిన శివబాబు
ప్రతివాదులు:
దొడ్డపునేని నారాయణరావు వగైరా

2వ ప్రతివాది:
బేతిన రవీంద్రనాథ్, తండ్రి: వెంకటరాజు, 73 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 16-1-37/బి, బేతినవారి వీధి, సామర్లకోట, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు దావా పరిహారం నిమిత్తం మీ పయిన పై కోర్టులో వాది అనువారు దావా దాఖలు చేసినందున అందుకు ఆక్షేపణలు తెలియజేయుటకు మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 08-5-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.

వాది తరపు అడ్వకేట్
సి.ఎస్.శ్యామసుందరమూర్తి (శ్యామ్)
అడ్వకేట్, డోర్ నెం.16-4-2, పల్నాటివారి వీధి
పెద్దాపురం, సెల్: 9849364451

In the Court of the Principal Senior Civil Judge, Kakinada

S.O.P. No. 6/2023

Between:
1. Balagam Satyanarayana, S/o. late Ramaswamy, age 58 yrs, D.No. 4-164, Ramalayam Street, Patha Gaigolupadu, Kakinada.
2. Balagam Venkata Ramana, S/o. late Ramaswamy, age 55 yrs, D.No. 9-245/3, Beside MDO Office, Ramanayyapeta, Kakinada.
...Petitioners

AND

Nil **...Respondents**

పై నెంబరు కేసులో పిటిషనర్లు పై నెంబరు కోర్టులో Sri Balagam Appalaraju గారు చనిపోయినందున అతని యొక్క State Bank of India, Ramachandrapuram Branch, S.B. A/C No. 30196454355 లో ఉన్నటువంటి Rs. 4,56,194-72/- (Rupees Four Lakhs, Fifty Six Thousand One Hundred and Ninety four and seventy two paisa) పై నెంబరు పిటిషనర్లకు ఇప్పించవలసిందిగా పై నెంబరు కోర్టులో వారి వారసులు సక్సెషన్ సర్టిఫికెట్ ఇప్పించమని పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో ఎవరికైన ఏవిధమైన అభ్యంతరములున్నచో **ది. 12-05-2023వ తేదీన** పై నెంబరు కోర్టులో **ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలియజేసుకోవలసిందిగా యావన్మందికి తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పి.వి.భావన్నారాయణ, అడ్వకేట్
డో.నెం. 1-5-21, కొండయ్యపాలెం
కాకినాడ, సెల్: 9848294280

In the Court of Honourable Principal Junior Civil Judge at Rajamahendravaram

O.S. No. 365/2022

Between:
State Bank of India, RASMECCC & SARC, Danavaipeta, Rajahmundry, Rep. by its Manager ***...Plaintiff***

Vs

M/s. Siri Kirana & General Stores, Rep. by its Proprieties, Revu Madhavi, D.No. 68-8-3, Gandhipuram-4, Rajahmundry - 533103.
...Defendant

SUMMONS

Please take notice that the above plaintiff filed the suit against you for recovery of an amount Rs. 1,48,994/- together with subsequent interest and other reliefs. The above suit stand posted **to 01-05-2023** for your appearance either in person or through a pleader on the above mentioned date in the said court **at 10.30 A.M** to answer the claim, failing which the matter will be disposed off as per law.

KANDUKURI SRINIVAS
SBI Panel Advocate
Rajamahendravaram
Cell: 9059549017